GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 25-6-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# సాగుపై ఆశలు

**ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న వానలు**

**జోరందుకున్న వ్యవసాయ పనులు.. రైతులు బిజీ బిజీ**

సాగుపై ఆశలు ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతుల ఆశలను చిగురింప చేస్తున్నాయి. జిల్లాలో ఈ సీజన్‌లో 5.91 లక్షల ఎకరాలు సాగవుతున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. ఏటా జూన్ మొదటి వారంలో రైతులు పత్తి విత్తనాలు, మూడో వారంలో సోయా విత్తనాలు, తర్వాత కంది పంటలు వేస్తారు.

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):



ఆదిలాబాద్, జూన్ 24(నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతుల ఆశలను చిగురింప చేస్తున్నాయి. జిల్లాలో ఈ సీజన్‌లో 5.91 లక్షల ఎకరాలు సాగవుతున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. ఏటా జూన్ మొదటి వారంలో రైతులు పత్తి విత్తనాలు, మూడో వారంలో సోయా విత్తనాలు, తర్వాత కంది పంటలు వేస్తారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉందని, వర్షా లు తక్కువగా పడుతాయని వాతావారణ శాఖ అధికారుల సూచనల నేపథ్యంలో రైతులు సాగుపై ఆందోళన చెందుతున్నారు. ఏటా జూన్ మొదటి వారంలో కురిసే వర్షాలు ఈసారి జాడ లేకుండా పోయాయి. భూములు సిద్ధం చేసిన రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. మూడు వారాల తర్వాత ఆలస్యంగా వానలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజుల నుంచి వర్షాలు పడుతున్నాయి.

మిగతా 2లో

## సైబర్ నేరాలకు.. మ్యూల్ అకౌంట్లు

**కమీషన్లకు కక్కుర్తిపడి నేరాలు చేస్తున్న ఆరుగురి అరెస్ట్**

**బ్యాంకు లావాదేవీల్లోకి రూ.కోట్ల మళ్లింపు**

2లో

## నిఖిల్ మృతిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశం

**అనుమానాలున్నప్పుడు నిష్పాక్షిక దర్యాప్తు అవసరం**

**తేల్చి చెప్పిన హైకోర్టు**

8లో

# సైబర్ నేరాలకు.. మ్యూల్ అకౌంట్లు



హైదరాబాద్ హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు రూ.1.22 కోట్ల పెట్టుబడి, ట్రేడింగ్ మోసాల కేసులో ఆరుగురిని అరెస్ట్ చేశారు. సైబర్ నేరాల ద్వారా వచ్చిన అక్రమ సొమ్మును దారి మళ్లించడానికి ఉపయోగించే మ్యూల్ అకౌంట్ల నెట్‌వర్క్‌ను నిందితులు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఖాతాలను ఆన్‌లైన్ ట్రేడింగ్, మనీలాండరింగ్ కార్యకలాపాలకు ఉపయోగించినట్లు సమాచారం. సైబర్ మోసాలకు సహకరిస్తున్న ఆర్థిక నెట్‌వర్క్‌లను అణిచివేయడంలో భాగంగా హైదరాబాద్ పోలీసులు ఈ ఆరుగురిని అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో బేగంపేట, చంపాపేట్, వనపర్తిలకు చెందిన వారు ముగ్గురు ఉండగా, ఒకరు అనంతపురం, మరో ఇద్దరు మహారాష్ట్రలోని పర్భనికి చెందినవారుగా పోలీసులు తెలిపారు. జనవరి నెలలో హైదరాబాద్‌కు చెందిన ఒక బాధితుడిని ఒక వాట్సాప్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూపు ద్వారా మోసగాళ్లు సంప్రదించారు. అధిక లాభాలు, ఐపీఓ కేటాయింపులు జరుగుతాయని నమ్మించి నకిలీ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పెట్టుబడి పెట్టేలా చేశారు. బాధితుడికి నమ్మకం కలిగించడం కోసం మొదట్లో రూ.1.05లక్షలు విత్ డ్రా చేయడానికి అనుమతించారు. ఆ తర్వాత బాధితుడు 19 లావాదేవీల ద్వారా రూ.1.22కోట్లు పెట్టుబడి పెట్టాడు. మోసగాళ్లు తమ నకిలీ ప్లాట్‌ఫామ్‌లో రూ.15.69కోట్ల లాభం వచ్చినట్లు చూపించి ఆ ఐపీఓలను విడుదల చేయడానికి అదనంగా మరో రూ.35లక్షలు డిమాండ్ చేశారు. పోలీసు దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం కీలక నిందితుల్లో ఒకరు అధిక విలువ కలిగిన కరెంట్ బ్యాంక్ ఖాతాలను తెరవడమే ధ్యేయంగా కంపెనీ స్థాపించారు. ఆ పై సదరు ఖాతాల ఇంటర్నెట్ బ్యాంకింగ్ అధికారిక వివరాలను ఇతర వ్యక్తులకు పంచుకున్నాడు. ఈ ఖాతాలను సైబర్ నేరాల ద్వారా వచ్చే సొమ్మును దారి మళ్లించడానికి, ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా వచ్చే వసూళ్లు దాచడానికి ఉపయోగించారు. అంతేకాకుండా నిజమైన వ్యాపార ఖాతాలను కమీషన్ ఆధారిత అగ్రిమెంట్లతో సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు బ్యాంక్ ఖాతాలను సరఫరా చేయడం ద్వారా కమీషన్లు సంపాదించేవారని పోలీసులు తెలిపారు. ఈక్రమంలో చంపాపేటకు చెందిన నిందితుడు సరఫరా చేసిన ఒక యెస్ బ్యాంకు ఖాతాకు దేశవ్యాప్తంగా 26 కేసులతో సంబంధం ఉన్నదని, ఇందులో 4 కేసులు తెలంగాణకు చెందినవేనని చెప్పారు. ఈ ఖాతా లావాదేవీలను చూస్తే రూ.1.10కోట్లు , పర్భణికి చెందిన మరో ఇద్దరు నిందితులు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతా దేశవ్యాప్తంగా 18 కేసులలో ఉండగా వీటి ద్వారా రూ.3.37కోట్లు దారిమళ్లించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇలా బ్యాంకు ఖాతాలను సమకూర్చడంలో నిందితుల క్రియాశీల భాగస్వామ్యం ఉందని తెలిపారు. నిందితులనుంచి మూడు మొబైల్‌ఫోన్లు, నాలుగు ఏటీఎం కార్డులు, రెండు చెక్ బుక్స్, రెండు బ్యాంకు పాస్‌బుక్కులు, మూడు ఎయిర్‌టెల్ సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సైబర్ క్రైమ్స్ డీసీపీ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో ఏసీపీ శివమారుతి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ వై గౌరినాయుడు నేతృత్వంలోని సైబర్‌క్రైమ్ పోలీసు స్టేషన్ బృందం ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. రికవరీ చేయడంలో ఎస్ఐ కె. హిమారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ సునీల్, కానిస్టేబుళ్లు సాయినాథ్, అశోక్, రాజేందర్, డీ.మీనా కీలకపాత్ర పోషించారని, ఈ సైబర్ క్రైమ్ బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేయాలి

**'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' ప్రత్యేక అధికారి ఇలంబర్తి**

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 24 : సంక్షేమ ఫలాలు అన్ని అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలని 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' ప్రత్యేక అధికారి ఇలంబర్తి అన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ ఫలాలు అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఇన్నోవేటివ్ ఆలోచనలతో అధికారులు ముందుకు సాగాలన్నారు. అంతకు ముందు ఫొటో గ్యాలరీని కలెక్టర్, అధికారులతో కలిసి తిలకించారు.

**ప్రజల సమష్టి భాగస్వామ్యంతో సక్సెస్**

ప్రజలు, ప్రజాప్రతినిధుల సమష్టి భాగస్వా మ్యం, అధికారుల కృషితోనే 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' విజయవంతమైందని నిర్మల్ కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమా లు, గ్రామ వార్డు సభలు, పెండింగ్ క్లియరె న్సు, అరైవ్ అలైవ్ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమీక్షలో నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిశోర్‌కుమార్, డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, డీఆర్వో రాథోడ్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు [illegible] పై

ఆదిలాబాద్ జిల్లాలో ఈనెల 20 వరకు 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నాలుగు రోజులుగా పడుతున్న వానలతో వాతావరణం చల్లబడింది. బుధవారం జిల్లాలో 33 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వానకాలం సాగు ఇప్పటికే ఆలస్యం కాగా వర్షాలతో జిల్లావ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. రైతులు పత్తి, సోయా విత్తనాలను వేయడంలో బిజీగా ఉన్నారు. జిల్లాలో ఈ సీజన్‌లో 4.32 లక్షల ఎకరాల్లో రైతులు పత్తి, 72 వేల ఎకరాల్లో సోయా సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో మొదటిసారి వేసిన పత్తి విత్తనాలు వర్షాల పడకపోవడంతో మొలకెత్తకపోగా రెండోసారి విత్తనాలు వేస్తున్నారు. రైతులు సాగుపై ఆశలు పెట్టుకున్న ఎల్‌నినో ప్రభావం ఏ మేరకు ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. మొక్కలకు అవసరమైన సమయంలో వానలు పడకపోతే దిగుబడులపై ప్రభావం పడుతుందని అంటున్నారు. గతేడాది అధిక వర్షాల కారణంగా రైతులు చేతికొచ్చిన పంటలు నష్టపోగా, ఈ ఏడాది ఎల్‌నినో అన్నదాతల్లో ఆందోళనకు గురి చేస్తున్నది.

# రాజీవ్ యువ వికాసంపై యువత ఆశలు.. నిరాశలేనా?

చిన్నగూడూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన "రాజీవ్ యువ వికాసం" పథకం కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువత ఆశలు నెరవేరక నిరాశలో మునిగిపోయారు. స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తామంటూ ప్రభుత్వం రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందిస్తామని ప్రకటించగా, వేలాది మంది యువకులు, మహిళలు ఆశతో దరఖాస్తులు సమర్పించారు. అయితే సంవత్సరం గడిచినా రుణాల పంపిణీపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో యువతలో ఆందోళన నెలకొంది. 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించడంతో నిరుద్యోగులు కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు ఖాతా వివరాలు, రేషన్ కార్డులు తదితర పత్రాలను సేకరించేందుకు తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల చుట్టూ రోజుల తరబడి తిరిగారు. పరిమిత గడువులోగా దరఖాస్తులు సమర్పించేందుకు మండుటెండల్లో క్యూలో నిలబడి, రూ.500 నుంచి రూ.1,000 వరకు ఖర్చు చేసి పత్రాలను సిద్ధం చేశారు. దరఖాస్తులు స్వీకరించిన వెంటనే రుణాలు మంజూరవుతాయనే ఆశతో ఉన్న యువతకు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందకపోవడంతో తీవ్ర నిరాశ నెలకొంది. స్వయం ఉపాధి ద్వారా జీవితంలో స్థిరపడాలన్న కలలు కరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నాయకుడు చెక్కల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాజీవ్ యువ వికాసం పథకం కింద అర్హులైన వారికి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సతీష్ యాదవ్- అరుణ దంపతుల 15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా

**కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహార వితరణ**





**ఎల్బీనగర్ జూన్ 24, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు సతీష్ యాదవ్- అరుణ దంపతుల 15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పిల్లల పాఠశాలలో అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో అనాధ విద్యార్థులు కేక్ కట్ చేసి సతీష్ యాదవ్- అరుణ దంపతులకు విద్యార్థులు 15వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ దంపతులు మాట్లాడుతూ మా పెళ్లి రోజు వేడుకను అనాధాశ్రమంలో పిల్లల మధ్య జరుపుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ తో పాటు సేవ సమితి యొక్క కమిటీ సభ్యులు అందరూ పాల్గొని అల్పాహార వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిర మహిళా శక్తి చీరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ....

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి వార్డు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఇందిర మహిళా శక్తి చీరాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పిఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్ , రాగం నాగేందర్ యాదవ్ , శ్రీ నార్నె శ్రీనివాస్ రావు , యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ , శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి సేవా ఇస్లావత్ , ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి, సీఓ పద్మ, సీఓ శ్రీకాంత్ తదితర అధికారులు, డ్వాక్రా సంఘ మహిళా సభ్యులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ ఎచ్ జీ )మహిళలకు చీరలను పంపిణీ చేశారు. మహిళల సంక్షేమం మరియు సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హత కలిగిన మహిళకు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




# డ్రగ్స్ రహిత భూపాలపల్లి లక్ష్యంగా యువతకు అవగాహన

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జెండా ఊపి రన్ ప్రారంభం
- డ్రగ్స్‌కు నో చెప్పండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ పిలుపు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భూపాలపల్లి జిల్లాలో బుధవారం 2కే రన్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ జెండా ఊపి ఈ రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం" అనే సందేశాన్ని యువతకు అందించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, కుటుంబాలు మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, యువత, అధికారులు, పోలీసు సిబ్బంది మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, వాటి దుష్ప్రభావాలు మరియు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ




సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, జీవిత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని కోరారు. డ్రగ్స్ రహిత భూపాలపల్లి జిల్లా నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలన సందర్భంగా విద్యార్థులకు ఆర్కేఎస్ ఫౌండేషన్ ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ!

**నల్లగొండ:** భారత ప్రధానిగా నరేంద్రమోడీ 12 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆర్‌ఎస్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, నల్లగొండ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పిల్లి రామరాజు యాదవ్, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ డీవీకే రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించారు. విద్యార్థులకు నోట్ బుక్స్ తో పాటు పెన్నులు, పెన్సిళ్లు, ఎగ్జామ్ ప్యాడ్స్ ను పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

**పుట్టిన రోజు సందర్భంగా రామరాజు వినూత్న పిలుపు**

ఇటీవల తన పుట్టినరోజు సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. తనకు శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలు, బొకేలు తీసుకురావడం కంటే విద్యార్థులకు ఉపయోగపడే నోట్‌బుక్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ అందించాలని కోరారు. ఆయన పిలుపుకు భారీ స్పందన లభించింది. ఈ పిలుపు మేరకు సుమారు 2,000 నోట్‌బుక్స్, 4,000 పెన్నులు, 100 ఎగ్జామ్ ప్యాడ్స్ వచ్చాయి. వాటిని శానంపూడి సైదిరెడ్డితో కలిసి పిల్లి రామరాజు యాదవ్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.

**ఆర్కేఎస్ ఫౌండేషన్ సేవలను అభినందించిన సైదిరెడ్డి**

ఈ సందర్భంగా మాట్లాడిన శానంపూడి సైదిరెడ్డి, ఆర్కేఎస్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను అభినందించారు. విద్యార్థుల నుంచి పేదల వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం ఆనందంగా ఉందని సైదిరెడ్డి అన్నారు. గత 12 ఏళ్లలో దేశ అభివృద్ధికి ప్రధాని మోడీ అహర్నిశలు కృషి చేశారని, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు డిజిటల్ సేవలను అందిస్తూ వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**పార్టీ కార్యకర్తలు, అభిమానులకు రామరాజు కృతజ్ఞతలు**

పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. తన పుట్టినరోజు సందర్భంగా స్పందించి విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రిని అందించిన పార్టీ కార్యకర్తలు, మిత్రులు, అభిమానులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడమే కాకుండా, విద్యకు అవసరమైన ప్రోత్సాహాన్ని కూడా అందించిందని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విపస్య విద్యా సంస్థల చైర్మన్ బండారు ప్రసాద్, ఆర్కేఎస్ కమిటీ మెంబర్, 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణం రాజు యాదవ్, ఆర్కేఎస్ కమిటీ మెంబర్ పిల్లి శివరాజు, 25వ డివిజన్ కార్పొరేటర్ నవ్యశ్రీ రాఖీ, 39వ డివిజన్ కార్పొరేటర్ దాసరి సాయి, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు యూసుఫ్ ఉద్దీన్, బీజేపీ సీనియర్ నాయకులు పోతెపాక సాంబయ్య, మాజీ కౌన్సిలర్ ఊట్కూరు వెంకట్ రెడ్డి, బీజేపీ నాయకులు యాణాల కరుణాకర్ రెడ్డి, కందుల శ్రీను, పర్వతం శరత్, లగడపురం వెంకన్న, ఈశ్వర్, కొప్పు సంతోష్, రవి నాయక్, చిన్నాల ఆంజనేయులు, ఆర్కేఎస్ సభ్యులు శ్రీధర్ రెడ్డి, జాన్ రెడ్డి, ఉపేందర్, పిల్లి కోటేష్, సైదులు, మర్రి కొండలు, దుబ్బాక మల్లేష్, అన్నపూర్ణ సేవాభారతి శ్రీకాంత్ పాల్గొన్నారు.





# ప్రశ్నిస్తే విమర్శలు..పోరాడితే రాజకీయాలా?

- బంద్ సక్సెస్‌తో అధికార పార్టీలో భయం మొదలైందా?
- ప్రైవేట్ స్కూళ్లకు కాంగ్రెస్ కాపలా?
- ఫీజుల దోపిడీపై మౌనం ఎందుకు : ఏబీవీపీ ఆగ్రహం
- విద్యార్థుల సమస్యలు కనిపించవు, ఏబీవీపీ పోరాటమే కనిపిస్తుందా : ఏబీవీపీ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడమే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ప్రధాన లక్ష్యమని, విద్యార్థుల హక్కుల సాధన కోసం సంస్థ నిరంతరం ఉద్యమిస్తుందని ఏబీవీపీ నగర కార్యదర్శి అడప సాయి కిరణ్ అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ చేపట్టిన బంద్ విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేక కొందరు కాంగ్రెస్ నాయకులు రాజకీయ ప్రేరేపిత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఏబీవీపీని రాజకీయ పార్టీలతో ముడిపెట్టడం అవగాహన లోపమేనని, ఏబీవీపీకి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించడం తమ బాధ్యత అని పేర్కొన్న ఆయన, గతంలో టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై కూడా ఏబీవీపీనే ముందుండి పోరాడిందని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా రంగంలో నాణ్యత పెంపు వంటి అంశాలపై ఏబీవీపీ నిరంతరం ఉద్యమిస్తోందన్నారు.



విద్యార్థుల సమస్యలపై స్పందించాల్సిన అధికార పార్టీ నాయకులు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు మద్దతుగా నిలవడం విచారకరమని విమర్శించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, విద్యార్థినులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు వంటి హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదన్నారు. "ఏబీవీపీ రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసే అతిపెద్ద విద్యార్థి సంస్థ. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల సమస్యలపై మా పోరాటం మారదు" అని అడప సాయి కిరణ్ పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను పక్కదారి పట్టించేందుకు కొందరు చేస్తున్న రాజకీయ విమర్శలను విద్యార్థి సమాజం నమ్మదని, విద్యార్థుల హక్కుల సాధన కోసం ఏబీవీపీ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, సుశాంత్, సంతోష్, సాయి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి

- విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒకేసారి పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, లావుడియా రాజు

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 24(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని విద్య హక్కు చట్టాన్ని ప్రకటబందీగా అమలు చేయాలని, రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి వేముల నాగరాజు లావుడియా రాజు అన్నారు.. బుధవారం రోజు సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలోని భవనంలో సంస్థాన్ నారాయణపురం మండల 24వ మహాసభ జిల్లా కమిటీ సభ్యుడు అరవింద్ అధ్యక్షతన జరిగింది. స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజ లక్ష్యాలు కలిగిన అరుణ పతాకాన్ని సంఘం జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు ఆవిష్కరించారు. అనంతరం మహనీయులు భగత్ సింగ్ చేగువేరా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది , మహాసభకు ప్రారంభ సభ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మాట్లాడుతూ... జిల్లాలో పుట్టగొడుగుల ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయని, ఎలాంటి అనుమతి లేకుండా పాఠశాలలో అడ్మిషన్లు తీసుకుంటున్నారని అలాంటి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విద్యను ఉచితంగా ఇవ్వకుండా విద్యను వ్యాపారంగా చేస్తున్నారని అదేవిధంగా ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్లోనే స్టేషనరీ షూ టై బెల్టు దుస్తులు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లో అమ్ముతు విద్యను వ్యాపారంగా చేస్తున్నారు.స్కూల్లో ఫీజు ,అడ్మిషన్, బస్సు , టూషన్ , గేమ్స్ ఫీజు రకరకాల పేర్లతోటి తల్లిదండ్రుల నుండి ఆర్థిక భారం మోస్తున్నారని, సిబిఎస్సి ఐబిటి , ఐసిఎస్సి డిజిటల్ క్లాసుల రకరకాల పేర్లతోటి తల్లిదండ్రులను మోసం చేసి లక్షల ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు అదేవిధంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు , సంక్షేమ హాస్టల్లో అనేక సమస్యలతో స్వాగతం తెలుపుతున్నాయని, అనేక పాఠశాలలో పాఠశాలలు శిథిలా వ్యవస్థ చేరాయని గత 40 సంవత్సరాలు కట్టిన భవనాలు ఇప్పటికీ పూర్తిగా శిథిలా వ్యవస్థలో చేరినాయని అదేవిధంగా స్కూల్లో మరుగుదొడ్లు కడిగేవారే దిక్కులేరని అన్నారు. అనేక పాఠశాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని అన్నారు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒకేసారి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లో దుస్తులు పంపిణీ చేయాలన్నారు ప్రభుత్వము విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున కారణంతో పాఠశాలలో మూసివేయడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల పై బలోపేతం చేయడానికి కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలకు నిధులు కేటాయించాలని అన్నారు జిల్లాలో విద్యను వ్యాపారంగా చేసుకుంటున్న ప్రవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, ప్రవేట్ విద్యాసంస్థల విచ్చలవిడియా ఫీజుల దోపిడీ జరుగుతుందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు అనంతరం మండల నూతన కమిటీ 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు దొంతగాని అమరేందర్, మండల నాయకులు వెలిజాల సాయి, జంపాల సాయి తేజ, ఎస్కే గాలిం, నాగేశ్వరి, పావని శిరీష, తదితరులు పాల్గొన్నారు..







# గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- ఖుదవన్ పూర్ గ్రామ సర్పంచ్ మోడే. యాదయ్య
- గ్రామస్తులతో కలిసి హైమాక్స్ లైట్లు ప్రారంభం

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఖుదావన్ పూర్ గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఖుదావన్ పూర్ గ్రామంలో బుధవారం హైమాక్స్ లైట్లను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ పార్టీలకతీతంగా ప్రజలకు సేవలందిస్తూ గ్రామాభివృద్ధిలో ప్రజలను సైతం భాగస్వాములను చేస్తూ వారి సలహాలు సూచనలు పాటిస్తూ గ్రామ అభివృద్ధి చేస్తూ గ్రామ ప్రజల మనలను పొందుతున్న సర్పంచ్ మోడే యాదయ్య మన్ననలు గ్రామంలో చీకటి ఉండకుండా ఎల్లప్పుడూ వెలుతురు వెలుతురు ఉండే విధంగా ప్రభుత్వం నిధులు ఇవ్వడంలో ప్రతిపక్ష పార్టీ సర్పంచని వివక్ష చెబుతున్నప్పటికీ తన సొంత జిపి నిధులతో నాలుగు ఐమాక్స్ పోల్స్ ఏర్పాటు చేసి గ్రామంలో ఎక్కడ చీకటి లేకుండా చేయడం జరిగింది. గ్రామంలోని అందరి సహకారంతో గ్రామ సర్పంచిగా ఎన్నికైన యాదయ్య పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకపోయి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నారని గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ ఆలయాల విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వానం

మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



**ఎల్బీనగర్ జూన్ 24, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్, జడ్జెస్ కాలనీ ఫేజ్-1 లోని శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ దేవాలయాల విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 25, 26, 27 తేదీలలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడే కార్యక్రమానికి స్థానికులు ఒ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డికి ఆలయం వద్ద శాలువాతో సత్కారం చేసి, ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులతో కలిసి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆలయంలో జరిగే విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట వంటి మహోత్సవ కార్యక్రమాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే కాకుండా, సమాజంలో ఐక్యత, భక్తి, సేవాభావాన్ని పెంపొందించే పవిత్ర వేడుకలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు, యువకులు మరియు పెద్దలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ మహోత్సవ ఏర్పాట్లపై పలు సూచనలు చేస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కమిటీ సభ్యులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, షణ్ముఖ చారి, యాదయ్య, భిక్షపతి సాగర్, మాధవరెడ్డి, గోవింద్ రెడ్డి, భిక్షపతి గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ నెల 22 నుండి 26 వరకు యాంటీ డ్రగ్స్ ర్యాలీలు నిర్వహించాలనే కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలనే ఉద్దేశంతో మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బడంగ్పేట్ లోని మాస్టర్ మైండ్ కాలేజీ విద్యార్థులతో కలిసి ఇన్స్పెక్టర్ శోభన్ మరియు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు మరియు సిబ్బంది కలిసి ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో అందరూ డ్రగ్స్ వాడవద్దంటూ నినాదాలు చేసుకుంటూ అదే విధంగా డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రం నిర్మించాలని చెప్పడం జరిగినది. దేశ భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని వాటికి దూరంగా ఉండి తమ ఆశయ సాధన కోసం అంకుఠిత దీక్షతో అడుగులు వేయాలని ఇన్స్పెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ర్యాలి యందు మాస్టర్ మైండ్ స్టూడెంట్స్ మరియు అధ్యాపకులు ప్రిన్సిపాల్ అందరూ పాల్గొనడం జరిగినది.

## అంగన్వాడీ టీచర్లకు డ్రగ్స్ పై అవగాహన

చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్

**చౌటుప్పల్,జూన్ 24,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు డ్రగ్స్,మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై సిఐ మన్మధ కుమార్, ఎస్సై యాదగిరి లు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబం, సమాజం యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. అంగన్వాడీ టీచర్లు గ్రామస్థాయిలో ప్రజలకు, ముఖ్యంగా యువతకు, తల్లిదండ్రులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పిల్లలలో చిన్న వయస్సు నుంచే మంచి అలవాట్లు నేర్పించాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు లేదా డ్రగ్స్కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ సందర్భంగా అందరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్ల కోసం ముగ్గుల పోటీలు కూడా నిర్వహించి విజేతలను అభినందించి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను తమ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సంబంధిత శాఖ అధికారులు, కౌన్సిలర్స్ ,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# జననేత జగదీశ్వర్ గౌడ్ జన్మదిన సందర్భంగా రక్తదానశిబిరం,ఫ్రీ మెడికల్ క్యాంపు..



**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్ బి ఆర్ అపార్ట్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నేపల్లి సాంబశివ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా జగదీశ్వర్ గౌడ్ తనయుడు యువ నాయకులు యూత్ అడ్వైజర్ వైభవ్ కృష్ణ గౌడ్ విచ్చేసి కార్యక్రమం ప్రారంభించారు. అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల కోసం నిరంతరం తపిస్తూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జననేత జగదీశ్వర్ గౌడ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ రామ్మోహన్ రావు,రాగం మల్లిఖార్జున యాదవ్, సఫారి సత్యనారాయణ, దొడ్డసాంబశివరావు, నడిమింటి కృష్ణ, రాచమల్ల భాస్కర్ గౌడ్ ,బాలరాజ్ ముదిరాజ్ ,శేఖర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,కావూరి ప్రసాద్,అమరేందర్ రెడ్డి,మూర్తి, కనకమామిడి నరేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తాండ్ర రామచందర్ గౌడ్ ,రవికుమార్ గౌడ్,బాబు గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, గిరి బాబు,అమరేందర్ రెడ్డి, శివ ,యాదగిరి, రమేష్ యాదవ్, భరత్, సాయి కృష్ణ, కామినేని వాసు, ఆర్ బి ఆర్ నరసింహ, మన్నే విజయ్ ముదిరాజ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, కె రాంబాబు, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ



**చౌటుప్పల్,జూన్ 24, క్రైమ్ మిర్రర్:** గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సర్పంచ్ జువ్వి నర్సింహ్మలు అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ. 15లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాధాన్యత క్రమంలో అంచెలంచెలుగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ, సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే సొంతమన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, దశాబ్ద కాలంగా ఆగిపోయిన కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేయడంతో పాటు నిర్విరామంగా రేషన్ కార్డుల ప్రక్రియ చేపట్టడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ఇలా ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తూ మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పకీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, సామిడి సంధ్య, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గుసుగంటి వెంకటేశం, జంగం వెంకటమ్మ, మాజీ ఉప సర్పంచ్ లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, నాయకులు బద్రి లింగయ్య, ఐతరాజు సత్తయ్య, రాచకొండ కృష్ణయ్య,సామిడి లింగారెడ్డి, ఊదరి లింగయ్య, రాచకొండ వెంకటేశం, ఊదరి స్వామి, గుసుగంటి స్వామి,చెన్నోజు భూషణాచారి, బోనకుర్తి హరికృష్ణ, ఊదరి రవి, జంగం అంజయ్య, ఐతరాజు రవీందర్, బత్తుల సింహాచలం, కొంతం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, కాలనీ వాసులు, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హలో ఉపసర్పంచ్ -- చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-మందోళ్ల గూడెం గ్రామ ఉపసర్పంచ్,ఉప సర్పంచ్ల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి

**చౌటుప్పల్,జూన్ 24, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న "హలో ఉపసర్పంచ్ -- చలో హైదరాబాద్" కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న ఈ ధర్నా కార్యక్రమం పూర్తిగా ఉపసర్పంచుల హక్కులు, అధికారాల పరిరక్షణ కోసమేనని తెలిపారు. ముఖ్యంగా ఉపసర్పంచులకు ఉన్న చెక్ పవర్ రద్దు అంశంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యమానికి ఎలాంటి రాజకీయ రంగు లేదని, ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ ఈ కార్యక్రమం నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచుల హక్కులు, గౌరవం, అధికారాల పరిరక్షణే ఈ ధర్నా ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.కావున యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామానికి చెందిన ఉపసర్పంచులు తమ బాధ్యతగా భావించి పెద్ద ఎత్తున హాజరై



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కోదాడ ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దందా.

**అధిక ధరలకు పుస్తకాల విక్రయం**

**చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

**కేశబోయిన మురళీకృష్ణ ( తెలంగాణ స్టూడెంట్ యూనియన్)**



**కోదాడ, జూన్ 24 ( క్రైమ్ మిర్రర్ ):** పట్టణంలో గల వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలను విక్రయిస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తూ మార్కెట్లో కేవలం 2000 విలువ చేసే పుస్తకాలను 15 వేల నుండి 20వేల వరకు వసూలు చేస్తూ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు తీవ్రంగా మోయలేని భారాన్ని వారిపై వేస్తున్నారు తక్షణమే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల మీద చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు కోదాడ మండల విద్యాశాఖ అధికారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం తెలంగాణ స్టూడెంట్ యూనియన్ నాయకులు కేశబోయిన మురళీకృష్ణ మాట్లాడుతూ కటకమ్మగూడెం రోడ్ లో గల అక్షర స్కూల్ లో ఎలాంటి పర్మిషన్ లేకుండా బుక్స్ అధిక రేట్లకు అమ్ముతున్నారని స్టూడెంట్స్ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విద్యార్థి సంఘాలమైన మేము వెళ్లి స్కూల్ వారిని అడగగా వారు దురుసుగా ప్రవర్తించి మా మీదకు విచక్షణ రహితంగా వచ్చినారని వారు అన్నారు. అనంతరం ఎంఈఓ సలీం షరీఫ్ కి సమాచారం అందించగా తక్షణమే అక్షర స్కూల్ కు చేరుకుని స్కూల్లో తాళాలు వేసిన గదులను ఓపెన్ చేయగా లక్షల రూపాయల విలువైన నోటు బుక్స్, బుక్స్ రూమ్ లో భద్రపరిచి ఉండటాన్ని చూసి ఆ రూములను సీజ్ చేయటం జరిగినది. గతంలో బార్ అండ్ రెస్టారెంట్ నడిపిన బిల్డింగులకు స్కూల్ పర్మిషన్ ఎలా ఇచ్చారని విద్యార్థి సంఘాలు వాపోయారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా బుక్స్ అమ్ముతున్న ప్రైవేటు స్కూల్స్ పై చర్యలు తప్పవని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశబోయిన మురళీకృష్ణ , తెలంగాణ స్టూడెంట్ యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మేకల వీరబాబు, ఎంఎస్ ఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పందిటి నవీన్ కుమార్ మాదిగ, గంటేపంగు నమ్రుత్, తెలంగాణ స్టూడెంట్ యూనియన్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు పుట్టపాక ఉదయ్ భాస్కర్, రేపాకుల సందీప్, మీర్జా షకీల్, బెల్లంకొండ హరి గౌడ్, సిద్దు యాదవ్, ఐశ్వర్ తేజ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం, ప్రయోజనాలను కాపాడటమే ముఖ్య ధ్యేయం

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి జిల్లా,జూన్ 24, క్రైమ్ మిర్రర్ :** బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అడ్డగూడూర్ మండలం రేపాక గ్రామ శివారు లో గల ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం కోసం 10మంది రైతులకు ఎకరానికి 12 లక్షలు చొప్పున ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చేతుల మీదుగా రైతులకు చెక్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, రైతుల ప్రయోజనాలను కాపాడటమే తమ ముఖ్య ఉద్దేశమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ స్పష్టం చేశారు. డి రేపాక గ్రామ రైతుల భూములకు సంబంధించిన పరిహారం విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో నిర్ణయించిన రేటు ప్రకారం ఎకరాకు కేవలం రూ. 6 లక్షలు మాత్రమే ఇచ్చే అవకాశం ఉండేదన్నారు. అయితే, దశాబ్దాలుగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న రైతుల పరిస్థితిని వివరించడానికి తాను స్వయంగా జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యానని పేర్కొన్నారు. రైతుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని, నిర్ణయించిన రూ. 6 లక్షలకు తోడుగా మరో రూ. 6 లక్షలు కలిపి అందించాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇందుకు అంగీకరించిన కలెక్టర్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులతో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి, ఈ ప్రక్రియను వేగవంతం చేసినందుకు స్థానిక ఆర్డీఓకు, అలాగే ఇందుకు పూర్తిగా సహకరించిన మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డికి, సర్పంచ్‌కు, గ్రామ రైతులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,తహసీల్దార్ ఎ. శేషగిరి రావు,డిప్యూటీ తహసీల్దార్ నరసింహ రావు, నగేష్ కుమార్,రెవిన్యూ ఇన్స్పెక్టర్,మాదవి జిపిఓ రేపాక గ పాల్గొన్నారు.

# టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చౌటుప్పల్, జూన్ 24, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క కుటుంబానికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కుటుంబ యజమాని అనుకోకుండా మరణిస్తే కుటుంబం రోడ్డున పడకుండా ఇన్సూరెన్స్ కుటుంబాలను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ లు బత్తుల వాణి విప్లవ్, ఊడుగు జ్యోతి రమేష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పబ్బు రాజు గౌడ్,మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ బిజినెస్ అసోసియేట్ కొండ వెంకటరమణారెడ్డి, ఫణి కుమార్, దిల్సుక్నగర్ బ్రాంచ్ మేనేజర్ శ్యామ్ రావు, ట్రైనింగ్ ఆఫీసర్ శర్మ, ఏబీఎఎం మురళి, శ్రీధర్, శివం సింగ్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగంపై తపస్య జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**ఎల్బీనగర్ , జూన్ 24,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** విద్యార్థులు సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని చైతన్యపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. సైదులు సూచించారు. అక్రమ మాదకద్రవ్యాల వినియోగం మరియు రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం ప్రచారాల్లో భాగంగా బుధవారం తపస్య జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ, ప్రస్తుతం సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు వంటి సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు ఇతరులకు తెలియజేయకూడదని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు లేదా లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు ఆయన వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమంతంగా ఉండేందుకు 1930కి వెంటనే కాల్ చేసి వాటిని అరికట్టడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని పేర్కొన్నారు. స్నేహితుల ఒత్తిడి లేదా తప్పుడు ప్రలోభాలకు లొంగకుండా మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు. అదేవిధంగా విద్యార్థులు ఉన్నత లక్షణాలు ఎంచుకొని వాటి వైపుగా గమ్యాన్ని సాగించాలని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మహిళల భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, చట్టాల పట్ల గౌరవం వంటి అంశాలపై కూడా విద్యార్థులకు సి ఐ సైదులు అవగాహన కల్పించారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఐ సమాధానాలు ఇస్తూ, బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం కల్పించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచింది అని ఆయన అన్నారు.

# మత సామరస్యానికి నిదర్శనం మొహారం పండుగ

**మొహరం పండుగ సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన యాస లక్ష్మారెడ్డి**



**ఆత్మకూరు(ఎం),జూన్24/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో మొహరం పండుగను కుల, మత భేదాలు లేకుండా గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో, సోదరభావంతో జరుపుకోవడం అభినందనీయమైన విషయం అని ఈ పండుగ పరస్పర ప్రేమ, గౌరవం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని,గ్రామంలోని యువత, పెద్దలు, మహిళలు అందరూ కలిసి మొహరం వేడుకల్లో పాల్గొని గ్రామ ఐక్యతను చాటడం ఎంతో సంతోషకరం అని అన్నారు. ఇలాంటి పండుగలు మన మధ్య స్నేహాన్ని, సామాజిక బంధాలను మరింత బలపరుస్తాయి అన్నారు. “కులం కాదు మంచి తనం మనిషితనం గొప్పది, మతం కాదు మానవత్వం గొప్పది. ఐక్యతతో జరుపుకునే ప్రతి పండుగ సమాజానికి ఆదర్శం.”అని మండల కాంగ్రెసు పార్టీ మాజీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి అన్నారు.

# మహిళల సమగ్ర అభివృద్ధికై సంక్షేమ పథకాలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా అల్మాస్‌గూడలోని రాజీవ్ గృహకల్పలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, గడ్డన్నారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, బోయపల్లి వెంకటరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సాధికారత, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్**



**చౌటుప్పల్,జూన్ 24,క్రైమ్ మిర్రర్ :** మండల వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సీబీఎస్ఈ అనుమతులు లేకున్నా తల్లిదండ్రులను మోసం చేసి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతూ, విద్యను వ్యాపారంగా మార్చాయని అన్నారు. అలాంటి విద్యా వ్యాపారాలను నియంత్రించాల్సిన అధికారులు వాటిపై చర్యలు తీసుకోవడం మానేసి ప్రోత్సహిస్తున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. చౌటుప్పల్ మండలంలో సీబీఎస్ఈ అనుమతులు లేకుండానే సీబీఎస్ఈ పేరుతో నడుస్తున్న పాఠశాలలు అనేకం ఉన్నాయని, వాటిపై జిల్లా విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారుల వ్యవహార శైలిపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తరఫున కోరారు.

# కె.పి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు చారిత్రాత్మక ఆమోదం

**నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటి కల సాకారం దిశగా ప్రభుత్వం అడుగు**

**పరిగి ఎమ్మెల్యే టి రాంమ్మోహన్ రెడ్డి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి భూ సేకరణ ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయడం నిర్ణయమని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వర్షం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కె. పి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ ప్రారంభించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా పరిగి, షాద్‌నగర్, వికారాబాద్, చేవెళ్ల తదితర ప్రాంతాల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు వెల్లడించారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు కోసం పోరాటం చేసినట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలను ప్రాజెక్టు ప్రాంతానికి తీసుకెళ్లి అవసరాన్ని వివరించారు. ముఖ్యమంత్రి సమక్షంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్లకు భూసేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని అధికారికంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. చీఫ్ ఇంజినీర్లు, ఉన్నతాధికారులతో కలిసి ప్రాజెక్టు స్థలంలో సమావేశం నిర్వహించి భూసేకరణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రిజర్వాయర్ పూర్తయిన తర్వాత సాగునీరు అందనున్న విస్తీర్ణం: షాద్‌నగర్ -- 61,824 ఎకరాలు చేవెళ్ల -- 1,24,713 ఎకరాలు జడ్చర్ల -- 24,112 ఎకరాలు పరిగి -- సుమారు 80,000 ఎకరాలు తాండూర్ -- 90,000 ఎకరాలు వికారాబాద్ -- 80,000 ఎకరాలు ఇబ్రహీంపట్నం -- 69,000 ఎకరాలు మహేశ్వరం -- 39,000 ఎకరాలు రాజేంద్రనగర్ -- 9,000 ఎకరాలు ఈ ప్రాజెక్టు ద్వారా వ్యవసాయాభివృద్ధి, భూగర్భ జలాల పెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారానికి దోహదం అవుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కృష్ణా జలాలతో పాటు గోదావరి జలాలను తీసుకువచ్చి కృష్ణా--గోదావరి సంగమం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అవసరమైతే ఇతర నియోజకవర్గాలకు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తామని



చెప్పారు. ఫిబ్రవరి 7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నేడు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ అప్పుల కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ, ప్రాజెక్టును పూర్తి చేసే వరకు వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. కె. పి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణకు రూ. 500--600 కోట్లు మొత్తం నిర్మాణానికి సుమారు రూ. 10,000 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు.

### రిజర్వాయర్ స్థల పరిశీలన

పత్రికా సమావేశం అనంతరం ఎమ్మెల్యేలు కె. పి. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి భూసేకరణ, సర్వే, నిర్మాణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. భూసేకరణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులో ప్రాజెక్టు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రైతులు భూసేకరణకు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోయే రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తుందని హామీ ఇచ్చారు. రైతులు చేసే త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. నేను చనిపోయిన తర్వాత ఈ రిజర్వాయర్‌కు నా పేరు పెట్టండి అని గతంలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. భూసేకరణలో ముందుగా సర్వే నిర్వహించి, అనంతరం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేస్తామని తెలిపారు. రిజర్వాయర్‌తో పాటు అనుబంధ కాలువల కోసం కూడా భూసేకరణ చేపడతామని వెల్లడించారు. ప్రభుత్వం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని కృతనిశ్చయంతో పనిచేస్తోందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి ఎం పి డి ఓ కార్యాలయంలో ఉద్యోగుల నిర్లక్ష్యం.. 11 గంటలైనా రాని అధికారులు

**ఖాళీ కుర్చీలే దర్శనం.. వికలాంగుల పెన్షన్ కోసం ఏడాదిగా తిరుగుతున్న బాధితుడు**



**క్రైమ్ మిర్రర్ పాలేరు:** నేలకొండపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఉదయం 11 గంటలు దాటినా విధులకు హాజరుకాకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ఖాళీ కుర్చీలు దర్శనమిస్తుండటంతో చేసేదిలేక వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పైనంపల్లి గ్రామానికి చెందిన దాసు అనే వ్యక్తి తన కుమార్తె వికలాంగుల పెన్షన్ కోసం కార్యాలయానికి వచ్చి నిరాశతో వెనుదిరిగారు. "గత సంవత్సర కాలంగా నా కుమార్తె పెన్షన్ కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈరోజు 11 గంటలకు వచ్చినా ఒక్క అధికారి కూడా లేరు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఉదయం 10:30 గంటలకు కార్యాలయం తెరవాల్సి ఉండగా, 11 గంటలు దాటినా అధికారులు రావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ధ్రువపత్రాలు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాల కోసం దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి చూసి వెనుదిరుగుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఉద్యోగులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.



# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**యాదాద్రి జిల్లా,జూన్ 24, క్రైమ్ మిర్రర్:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వారి సూచనల మేరకు అంతర్జాతీయ మాధక ద్రవ్య నిషేధ దినోత్సవం, అక్రమ రవాణ అవగాహన కార్యక్రమములో భాగంగా బుధవారం అరోరా యూనివర్సిటీలో కళాశాల వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, డ్రగ్ అవగాహన,సంరక్షక యూనిట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి వి. మాధవి లత పాల్గొని మాట్లాడుతూ.. డ్రగ్ వాడకం, దానికి ఆకర్షితులు కావటం యువత ఒక ప్యాషన్ గా ఈ దురలవాటులోకి వస్తున్నారని, మరికొందరు మానసిక వత్తిడి తగ్గుతుందని అలవాటు చేసుకోవటం జరుగుతుందని, ఇది వ్యసనంగా మారి జాతీయ సంపద అయిన యువత తమ జీవితాన్ని కోల్పోతుందని, ఒక్కసారి ఈ మాధక ద్రవ్య నేరములో చిక్కుకుంటే చట్టం నుండి తప్పించుకోవటం జరగదని, యువత ముఖ్యంగా దీనికి దూరంగా ఉండాలని తెలిపి, ర్యాగింగ్ కూడా ఒక అనాగరిక చర్య అని, ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే చట్టం విధించే శిక్షలే కాకుండా కళాశాల నుండి డీబార్ కూడా చేయటం జరుగుతుందని, జాతీయ న్యాయ సేవ సంస్థ డ్రగ్ అవేర్నెస్, వెల్నెస్ నావిగెషన్ అనే న్యాయ సేవల పథకాన్ని రూపొందించిందని, ఈ పథకం క్రింద ప్రత్యేక జిల్లా యూనిట్ ఉందని ఇందులో జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు ఉంటారని వీరు తగిన న్యాయ సేవలు, సహాయం అందేలా తోడ్పడుతారని తెలిపి, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఆసిడ్ దాడులు కూడా ఒక అనాగరిక చర్యే అని తెలిపి, న్యాయ సేవ సంస్థ బాదితులకు న్యాయ సహాయంతో పాటు నష్ట పరిహారం కూడా అందచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి తమ శాఖ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, తనిఖీలు కూడా నిర్వహిస్తున్నట్లు,



ముద్దాయిలకు, అక్రమ రవాణా చేసేవారిపై కేసులు పెట్టి శిక్షలు పడేలా కృషి చేస్తుందని తెలిపారు. భువనగిరి డి. ఎస్. పి బి రవీందర్ యువత నేర ప్రవృత్తి మానుకోవాలని, పొగ త్రాగడం, మద్యం సేవించటం వ్యాసనాలకు లోనైతే జీవితానికి అర్ధం ఉండదని తెలిపారు. జిల్లా మానసిక ఆరోగ్య ప్రాజెక్ట్ అధికారి డా. ప్రీతి స్వరూప్ డ్రగ్ అలవాటు మార్చుకోవటానికి ఏవిదంగా మన జీవన నడవడిని మార్చుకోవాలో, డ్రగ్ అలవాటు వలన మనకలిగే దుష్పలితాలపై వివరించారు.ట్రైని ఎక్సైజ్ ఇ ఎస్ వికాస్, ఎక్సైజ్ సి. ఐ లు రాధ కిషన్, బాలోజీ నాయక్ లు ఎక్సైజ్ శాఖ విధులు, మాధకద్రవ్య నిషేధంపై వారి శాఖ చేసే కృషిని వివరించారు. కళాశాల డైరెక్టర్ డా. చంద్రశేఖర్ తమ అరోరా విద్యా సంస్థలు కేవలం చదువు మీదే శిక్షణ కాక, క్రమశిక్షణ రేపటి జీవితానికి కావాల్సిన విద్యా నైపుణ్యత కూడా నేర్పిస్తున్నామని, ఇలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించటానికి మా విద్యా సంస్థలు ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్ సాయి శ్రీనివాస్, బి. వెంకటేష్, ప్యానల్ లాయర్ జె భాస్కర్ రెడ్డిలు న్యాయ సహాయం, చట్టం పరిధులు, శిక్షల అమలు అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో డ్రగ్ వలన కలిగే నష్టాలపై లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఎక్సైజ్ శాఖ వారు రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ, సివిల్ పోలీసు వారు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం

- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు

**యాదాద్రి జిల్లా,జూన్ 24, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలకు మరింత నాణ్యమైన విస్తృత వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన మినీ మీటింగ్ హల్ లో ఎయిమ్స్ బీబీనగర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఎయిమ్స్ బీబీనగర్ మధ్య సమర్థవంతమైన రిఫరల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన ప్రజలకు మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో కార్డియాలజీ, నెఫ్రాలజీ, క్యాన్సర్ చికిత్స వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు, గర్భిణీలకు ప్రత్యేక వైద్య సేవలు, రోడ్డు ప్రమాదాల అత్యవసర వైద్య సేవలు, క్రిటికల్ కేర్ యూనిట్, సాధారణ డయాగ్నస్టిక్ సేవలు, స్కానింగ్ సదుపాయాలు, బ్లడ్ బ్యాంక్ సేవలు, ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సేవల విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ఎయిమ్స్‌కు రిఫర్ చేయబడే రోగుల సమన్వయం కోసం ప్రతి ఆసుపత్రిలో లైజన్ అధికారులను నియమించాలని కలెక్టర్ సూచించారు.అలాగే ఎయిమ్స్ తరపున జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కూడా ఒక లైజన్ అధికారిని నియమించి రోగులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఎయిమ్స్‌లో అందుబాటులో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఓపీ సేవలు, చికిత్సా సదుపాయాలు, హైరిస్క్ గర్భిణీలకు అందించే వైద్య సేవలు మరియు రిఫరల్ విధానాలపై సమావేశంలో చర్చించారు. అలాగే ఎయిమ్స్ అందిస్తున్న "సంజీవిని" టెలిమెడిసిన్ సేవల ద్వారా నిపుణుల వైద్య సలహాలు పొందవచ్చని వివరించారు. ప్రజలకు ఉపయోగకరంగా ఉండే "స్వస్తి" యాప్‌ను మొబైల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని, ఎయిమ్స్ ఆసుపత్రికి 500 మీటర్ల పరిధిలో ఉన్నప్పుడు ఓపీ టోకెన్‌ను ముందుగానే బుక్ చేసుకోవడం ద్వారా వేగవంతమైన ఓపీ సేవలు పొందవచ్చని తెలియజేశారు. ఎయిమ్స్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖల సమన్వయంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలకు మరింత నాణ్యమైన మరియు విస్తృత వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. మనోహర్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కొండల్ రెడ్డి, డీసీహెచ్ఎస్ డా. సూర్యశ్రీ రావు, ఎయిమ్స్ ప్రొఫెసర్లు, వైద్యులు, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నూతన వధువరులను ఆశీర్వదించీన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లాంల సంజీవరెడ్డి



**ఆత్మకూరు(ఎం),జూన్24/క్రైమ్ మిర్రర్:** ఘట్కేసర్ నారాయణ గార్డెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్ మేనకోడలు శాలిని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లశీల సంజీవరెడ్డి .ఈ కార్యక్రమంలో చామపూర్ గ్రామ సర్పంచ్ వాకిటి లింగారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి సంజీవరెడ్డి, మరియు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి వల్లల నవీన్ కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి అనిల్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఓర్టూర్,మాటూర్ గ్రామాల మధ్య నరకప్రాయమైన రోడ్డు

**ఆత్మకూరు(ఎం),జూన్ 24/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలంలోని ఓర్టూర్ మరియు మార్టూర్ వయా పెద్దబావి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు తారు తేలిపోయి ప్రయాణించటానికి వాహనదారులకు, ప్రయాణికుల నరకప్రాయంగా మారిన రోడ్డు.ఈ రోడ్డుపై మట్టిపోయడంతో ఈ మధ్య కురిసిన వర్షానికి బురద మయంగా మారింది. ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటేనే వణుకు పుడుతుంది అని ఇరు గ్రామాల ప్రజలు భాధతో తెలిపారు.ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండు సంవత్సరాలు గడుస్తున్నాను పట్టింపే లేదు. స్థానిక ఎమ్మెల్యే ఈ రోడ్డు కుండా ప్రయాణిస్తున్నను వారికి ఏలాంటి భాధ కనిపించటంలేదు. మరి ప్రజల గురించి పట్టింపు లేని ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఉండికూడా లేనివారిగానే ఉన్నదీ. మా రోడ్డు బాగు చేసింది ఏప్పుడో?మాకు ఈ తిప్పలు తప్పేది ఏప్పుడో అంటున్న ఆయాగ్రామాల ప్రజలు.

